# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

## ఆగాఖాన్ విద్యాలయం ప్రిన్సిపల్ రేమండ్



పాల్గొన్న 12 ఏళ్లలోపు విద్యార్థులు

మహేశ్వరం, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ విద్యాభ్యాసన చేస్తే ఆశించిన లక్ష్యాలను సాధించుకోగలుగుతారని ఆగాఖాన్ అకాడమీ ప్రిన్సిపల్ రేమాండ్ తెలిపారు ఆదివారం మహేశ్వరం మండలం హార్డ్‌వేర్ పార్క్‌లోని ఆగాఖాన్ అకాడమీలో 'ఆర్ట్ ఫ్రమ్ హార్ట్' కార్యక్రమంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు విద్యార్థులకు చదువుతోపాటు చిత్రలేఖనం, నృత్యం, ఆట, పాటలలో శిక్షణ ఇవ్వాలని సూచించారు ఈ రంగాల్లో ప్రావీణ్యం ఉన్న విద్యార్థి చలాకీగా, ఉత్సాహంగా ఉంటాడని తెలిపారు ఆగాఖాన్ అకాడమీతో పాటు హైదరాబాదు, సికింద్రాబాదు నగరంలోని పలు ప్రాంతాలలోని పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు 2-16సంవత్సరాల వయసు విద్యార్థుల తొలి రౌండ్‌ను నగరంలోని పలు ప్రాంతాలల్లో జూన్-జులైలో నిర్వహించారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో నుంచి రెండో రౌండ్‌కు అర్హత సాధించిన 140 మంది విద్యార్థులకు ఆగాఖాన్ అకాడమీ క్యాంపస్‌లో ఆర్ట్ ఫ్రమ్ హార్ట్ గ్రాండ్ ఫినాలే పేరిట కార్యక్రమం నిర్వహించారు 6-9సంవత్సరాల విభాగంలో రియా అగర్వాల్, 10-12 సంవత్సరాల విభాగంలో అనుష్కషా, 13-16 సంవత్సరాల విభాగంలో సాయి సాహితిలు విజేతలుగా నిలిచారు ప్రిన్సిపల్ రేమాండ్ వీరికి బహుమతులు అందజేశారు పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి జ్ఞాపిక, మెమొంటో, ప్రశంసాపత్రం అందజేశారు కార్యక్రమంలో ఆగాఖాన్ అకాడమీ ఇన్‌ఛార్జి జాఫ్రీ ఫిషర్, ఇమ్రాన్ బందేలి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న చిన్నారులు



చిత్రం గీస్తున్న చిన్నారి